ఆహార భద్రత సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

కల్తీ లేని ఆహారం అందించాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- అధికారులతో సమీక్ష

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 14 : ప్రజలకు కల్తీ లేని ఆహారం అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్లో ఆహార భద్రతపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోటల్స్, రెస్టారెంట్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బేకరీల్లో వినియోగదారులను ఆకర్షించడానికి హానికరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరమన్నారు. నిషేధిత మయనిస్ రసాయన పదార్థాన్ని వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన రుచి, శుచి గల ఆహార పదార్థాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానా విధించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, జిల్లా అధికారులు రామారావునాయక్, ఫ్లోరెన్స్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆహార భద్రతశాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, వినీల్, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మరోసారి 'కుల గణన' సర్వే

సమగ్ర ఇంటింటి కుటుంబ (కుల గణన) సర్వేను జిల్లాలో ఈ నెల 16 (రేపటి) నుంచి 28వ తేదీ వరకు మరోసారి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంతకు ముందు నిర్వహించిన కుల గణన సర్వేలో పలు కారణాలతో పాల్గొనలేక పోయినవారు టోల్ ఫ్రీ నంబర్ 9052308621కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే ఎన్యూమరేటర్లు సర్వే వివరాలు నమోదు చేసుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్ ద్వారా సర్వే ఫాంను డౌన్ లోడ్ చేసుకొని నిర్ణీత నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో లేదా మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు అప్పగించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గడువులోగా పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి..

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పాఠశాల విద్య డైరెక్టర్ నర్సింహారెడ్డి, విద్యాశాఖ సెక్రటరీ యోగితరాణా పీఎం శ్రీ, సమగ్ర శిక్ష పథకాల అమలు తీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద జిల్లాలో ఎంపిక చేసిన 15ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అనంతరం జిల్లాలోని హెచ్ఎంలతో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో గ్రీనరీతోపాటు ఫుడ్ కోర్ట్ కోసం మొక్కలు పెంచాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు, హైమాస్ లైట్స్, సోలార్ ఫెన్సింగ్ పనులు చేపట్టాలన్నారు. పాఠశాల తలుపులు, కిటికీలకు మరమ్మతు పనులు చేయించాలని తెలిపారు. విజ్ఞానాన్ని అందించడానికి విద్యార్థులను విజ్ఞానయాత్రకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈవో ఎం రమేశ్, అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : ఏసీపీ

దేవరుప్పుల, ఫిబ్రవరి 14 : మండలంలోని వాగు పరివాహక ప్రాంతం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను వాహనాల్లో తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య హెచ్చరించారు. మండలంలో దాదాసాహెబ్ కాలనీ, గొల్లపల్లి, మన్‌పహాడ్, దేవరుప్పులతోపాటు పలు ప్రాంతాల్లో ఇసుక తరలించేందుకు ఆస్కారం ఉన్న రహదారులను ఆయన పరిశీలించి నిఘా పెంచాలని స్థానిక పోలీసులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. నూతనంగా రిక్రూట్ అయిన కానిస్టేబుళ్లు శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిచ్చి, మొదటి పోస్టింగ్‌లోనే మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సృజన్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

దేవరుప్పుల, ఫిబ్రవరి 14 : పెదమడూరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా జోగు శ్రీశైలం తన ట్రాక్టర్‌తో ఇసుక తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్టు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి జోగు శ్రీశైలంపై కేసు నమోదు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

గుంతలుపడిన పాలకుర్తి, దర్దేపల్లి ప్రధాన రహదారి

గుంతలమయమైన తొర్రూరు-పాలకుర్తి డబుల్ రోడ్డు

రోడ్లు ఇలా.. జాతరకు వచ్చేదెలా..!

- పాలకుర్తి రూట్‌లో గుంతలమయంగా రోడ్లు
- శివరాత్రి లోగా మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్
- పట్టించుకోని అధికారులు

పాలకుర్తి, ఫిబ్రవరి 14 : గుంతలమయమైన రోడ్లతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... శివరాత్రి జాతర సమీపిస్తున్నది రోడ్లు మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్‌శాఖల అధికారులు పట్టించుకోని దుస్థితి... రోడ్లు ఇలా... ప్రయాణించేదేలా..? అంటూ వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా పాలనలో రోడ్లను బాగు చేసేదేవరని వాహనదారులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే... ఈ నెల 25వ తేదీ నుంచి మహా శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. అందులో భాగంగా ఈ నెల 10న కలెక్టర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్‌లు కలిసి మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో పాలకుర్తికి నలువైపుల నుంచి భక్తులు భారీగా వస్తారని, గుంతలు పడిన రోడ్లను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని సూచించారు. దీంతోపాటు మూలమలుపుల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్‌శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశించినా అధికారుల్లో చలనం రాలేదని పలువురు వాపోతున్నారు. జాతరకు పట్టుమని పది రోజులు కూడా లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాంచారి మడూరు నుంచి పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి పాలకుర్తి, మొండ్రాయి నుంచి పాలకుర్తి, జనగాం నుంచి పాలకుర్తికి వచ్చే ప్రధాన రహదారులు గుంతలమయంగా మారాయి. అధికారులు స్పందించి జాతరలోపు రోడ్లను మరమ్మతులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

దేవరుప్పులలో వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని అక్షరా గార్డెన్‌లో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఆలకంట్ల యాదగిరి కుమారుడు అనిల్ వివాహం అఖిలతో జరిగింది. వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, ధరావత్ రాంసింగ్, ఈదునూరి నర్సింహారెడ్డి, అనంతోజు కృష్ణమూర్తి, బూత్కూరు అశోక్‌రెడ్డి, గోలి చినఉప్పల్‌రెడ్డి, కోతి ప్రవీణ్, కారుపోతుల భిక్షపతి, తోటకూరి కిష్టయ్య, కుతాటి నర్సింహులు, వంగ అర్జున్, రత్నాకర్‌రెడ్డి, ఇంటి మల్లారెడ్డి, ఎడమ నర్సింహారెడ్డి, హనుమంతు, జోగు సోమనర్సయ్య, గండపల్లి యాకయ్య, చిలుపురం సోమయ్య, లొడంగి వెంకన్న, మడికొండ ఎల్లయ్య, నవీన్‌నాయక్ తదితరులు ఉన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి..

కొడకండ్ల : మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరస్వామి మనుమడు అద్విక్ మొదటి జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

పాలకుర్తి : మండలంలోని ముత్తారంలో మాజీ వైస్ఎంపీపీ బొమ్మగాని శేఖరయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శేఖరయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాలకుర్తిలో కమ్మగాని శాంతమ్మ, బమ్మెరలో వంగాల నాగరాజు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కల్వల భాస్కర్‌రెడ్డి, చింతకింది ఉపేందర్, మాచర్ల ఎల్లయ్య, ఎడవెల్లి కృష్ణ, కడుదుల కరుణాకర్‌రెడ్డి, కమ్మగాని నాగన్న, వెంకటేశ్, బానోత్ మహేందర్, దార శంకరయ్య, జోగు గోపీ, బత్తిని గోపాల్, ఎన్నకూస యాకయ్య తదితరులు ఉన్నారు.

పాంనూర్‌లో కబడ్డీ క్రీడలు ప్రారంభం

క్రీడాకారులకు సూచనలిస్తున్న ముఖ్య అతిథులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని పాంనూర్ గ్రామంలో శుక్రవారం బాల బాలికలకు సబ్ జూనియర్ కబడ్డీ సెలెక్షన్స్, సీనియర్ కబడ్డీ క్రీడలు ప్రారంభించినట్లు నిర్వాహకులు సఫీర్, పొన్న బీరయ్య, ఒగ్గు రాజు, మాదిరెడ్డి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, మండల ప్రధాన కార్యదర్శి, జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శి తోటకూరి వెంకటేశ్వర్లుయాదవ్, మండల కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇనుగాల గణేశ్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించినట్లు వారు తెలిపారు. జనగామ జిల్లా తరుపున ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 20నుంచి 23వరకు వికారాబాద్‌లో జరిగే 34వ అంతర్ జిల్లాల చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు శనివారం ఉదయం వారి టీమ్‌లతో పాంనూర్ గ్రౌండ్‌కి రావాలని, క్రీడల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు 89190 73358, 8328211430, 90102 55898 ఈ నంబర్లను సంప్రదించాలని వారు కోరారు. క్రీడల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అఫీషియల్స్ కుమార్, సుధాకర్, రాజన్న, రాజు, చందర్, మహేశ్ పాల్గొన్నారు.

డీసీసీబీ, ప్యాక్స్ పదవీకాలం పొడిగింపు

హనుమకొండ, ఫిబ్రవరి 14 : రాష్ట్రంలోని పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీసీసీబీ చైర్మన్లు సత్తయ్య, రమేశ్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బోజారెడ్డి, వెంకటేశ్వరరావు, టీజీ క్యాబ్ ఎండీ గోపితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకున్నారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 14 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం సజావుగా కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 701మందికిగాను 634మంది హాజరుకాగా, 67మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 520మందికిగాను 498 మంది హాజరుకాగా, 22 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జనగామ పట్టణంలోని పరీక్ష కేంద్రాలను డీఐఈవో జితేందర్‌రెడ్డి సందర్శించగా, దేవరుప్పుల, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను డీఈసీ మెంబర్లు శ్రీనివాస్, శేఖర్, స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్, జనగామ కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశారు.

పెంబర్తిలో బీఆర్ఎస్ నాయకుడు రాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కవిత

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్సీ కవిత పరామర్శ

జనగామ రూరల్, ఫిబ్రవరి 14 : ప్రతి కార్యకర్తకు పార్టీ పరంగా అండగా ఉంటామని, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పూర్తి సహకారం అందిస్తామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. గురువారం జనగామ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె పెంబర్తి గ్రామస్తుడు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ భర్త రాజును పరామర్శించారు. కుటుంబసభ్యులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుంటాడని ధైర్యం చెప్పారు.

అక్కున చేర్చుకున్న పెంబర్తి ప్రజలు..

పెంబర్తికి కేసీఆర్ కూతురు వస్తుందని తెలువడంతో గ్రామ ప్రజలు తమ గ్రామానికి కేసీఆర్ బిడ్డ వస్తుందని రెండు కళ్లతో ఎదురుచూసి ఘనస్వాగతం పలికారు. గ్రామంలో కాలినడకన నడుస్తూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. గ్రామ ప్రజలు చూపిన ప్రేమను ఎన్నటికీ మరువనని కవిత అన్నారు. పండు ముసవి వారు సైతం ఎదురెల్లి సత్కరించడం తనను గుర్తుంచుకునేలా చేసిందన్నారు. కేసీఆర్ తమకు పెద్ద కొడుకు వలె అందించిన సేవలను, ఆయన పాలనను వారు కవితతో పంచుకున్నారు.

నేషనల్ మీన్స్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థిని ఎంపిక

చిల్పూరు, ఫిబ్రవరి 14 : మండలంలోని చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని తాళ్లపల్లి మధుప్రియ నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీం (ఎన్ఎంఎంఎస్ఎస్) 2024-25 విద్యాసంవత్సరానికి ఎంపికైనట్లు శుక్రవారం హెచ్ఎం సంపత్‌కుమార్ తెలిపారు. మధుప్రియను శుక్రవారం హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రఘునాథపల్లి, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) క్యాలెండర్‌ను బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి వై కుమార్‌గౌడ్, మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్‌తో కలిసి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించేందుకు నాయకులు ఇప్పటి నుంచే ఐక్యంగా పనిచేయాలయని కోరారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ కావాటి రాజయ్య, జిల్లా నాయకులు లోకుట్ల సృజన్, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీశ్‌గౌడ్, నాయకులు ముక్క పరశురాములు, కొర్ర రాజేందర్‌నాయక్, గుండె జోసఫ్, గాదె కుమార్, తిప్పారపు బాబురావు, ఇమ్మశెట్టి రఘు, ఎండీ రంజాన్, మహేందర్, దుబ్బాక నర్సింహులు, చాట్ల ఆంజనేయులు, యాదగిరి పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న రిటైర్డు ఆర్మీ సిబ్బంది

పుల్వామా అమరులకు ఘన నివాళి

జనగామ, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ) : పుల్వామా ఉగ్రదాడి అమరులకు జనగామ ఆర్టీసీ చౌరస్తాలో రిటైర్డు ఆర్మీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు కొవ్వొత్తులతో ఘన నివాళులర్పించారు. నాటి దాడిలో అమరులైన కుటుంబాలకు రిటైర్డు ఆర్మీ ఉద్యోగులు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డు ఆర్మీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కల్నల్ డాక్టర్ భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా కోశాధికారి సయ్యద్ యూసఫ్, సోమయ్య, అంజనారెడ్డి, కుమార్‌యాదవ్, సందీప్, నిరంజన్ ఉన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి జిల్లా కోర్టు 9వ అదనపు జడ్జిపై కోర్టు హాల్లో చెప్పు విసిరి దాడి చేసిన పోక్సో కేసు నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎనగందుల చంద్రరుషి మాట్లాడుతూ జడ్జిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నక్క సిద్ధులు, న్యాయవాదులు రవీందర్‌రెడ్డి, శంకర్, యుగేందర్, భిక్షపతి, లక్ష్మణస్వామి, శ్రీనివాస్, రాంరెడ్డి, దాసు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బాలికలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 14 : సమస్యలు ఎదురైనప్పుడు బాలికలు మనోధైర్యంతోపాటు బలమైన ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైష్ణవి హైస్కూల్లో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య, రవికుమార్, శ్రీలత, ఎస్సై స్వాతి, రవింద్ర, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

లింగాలఘనపురం, ఫిబ్రవరి 14 : మండల కేంద్రమైన లింగాలఘనపురంలో శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ప్యాట పక్కీరయ్య, గట్టగల్ల రాములు, అధ్యక్షుడిగా కుంటి రాంచందర్, ఉపాధ్యక్షులుగా గట్టగల్ల పెద్ద రాజయ్య, ప్యాట రాములు, గట్టగల్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గట్టగల్ల సంజీవ, కార్యదర్శిగా రాగల్ల ఎల్లేశ్, కోశాధికారిగా ప్యాట నరేశ్, కార్యవర్గ సభ్యులుగా గట్టగల్ల యాకయ్య, ముత్యాలు, జహంగీర్, గండి స్వామి, మేడ తరిమల్లయ్య, బర్రె మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

17న మండల స్థాయి ప్రజ్ఞోత్సవాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని ఎస్వీఎస్ గార్డెన్‌లో ఈనెల 17న మండల స్థాయి ప్రజ్ఞోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎంఈవో వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులతోపాటు కాంప్లెక్స్ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో బహుమతులు పొందిన విద్యార్థులను ఉదయం 9గంటల వరకు నిర్దేశిత ప్రదేశానికి హాజరు కావాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు వారివారి సబ్జెక్టుల్లో ఉన్నతమైన కృత్యాలను ప్రదర్శించేందుకు ఆసక్తి కనబర్చాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి భాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

WANTED

jobs Apply Now!

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

- రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన సీఐ మహేందర్‌రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

పాలకుర్తి, ఫిబ్రవరి 14 : గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలోని రాటేలా నవీ ప్రాంతానికి చెందిన ఆశీష్ రాంనాయక్ యాదవ్ వయస్సు 20ఏళ్లు, రాహుల్ రాంలఖాన్ తివారీ 24ఏళ్లు ఇద్దరు ముంబైలోని మోతెటెక్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. జల్సాలకు అలవాటు పడడంతో పని ద్వారా వచ్చే డబ్బులు సరిపోకపోవడం లేదు. గతంలో వీరితో పని చేసిన అన్నూ ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఉండగా అతడు గంజాయి సరఫరా చేస్తున్నాడని తెలుసుకుని అతడి వద్దకు వెళ్లారు. అన్నూ దగ్గరి నుంచి ఒక్కో ప్యాకెట్‌కు రెండు కిలోల చొప్పున పదహారు ప్యాకెట్లు రూ.లక్ష ఎనభైవేలకు కొనుగోలు చేశారు. తిరిగి రైలులో ముంబైకి వస్తుండగా వరంగల్‌లో పోలీసులు రైలును తనిఖీ చేస్తుండగా భయంతో వారిద్దరు రైలు దిగి వరంగల్ బస్టాండ్‌లో పాలకుర్తి బస్సు ఎక్కారు. పాలకుర్తి నుంచి హైదరాబాద్ వెళ్లి అక్కడి నుంచి ముంబైకి వెళ్లాలని పథకం వేశారు. పాలకుర్తి బస్టాండ్‌లో వీరు అనుమానాస్పదంగా తిరుగుతుండగా నమ్మదగిని వ్యక్తుల సమాచారం మేరకు పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకుని విచారించినట్లు సీఐ చెప్పారు. వారి నుంచి 31కిలో ల700గ్రాముల ఎండిన గంజాయిని, రెండు సెల్ ఫోన్లను స్వ